# చాణక్యతంత్రం

డా॥ బి.వి.పట్టాభిరామ్ Ph.D

ఎమెస్కో

## ఇందులో....


| | | |
|---|---|---|
| 1. | కథానాయకుడు కౌటిల్యుడి కథ | 9 |
| 2. | పుస్తకంలోని విషయం మస్తకంలోకి | 18 |
| 3. | కార్పోరేట్ కౌటిల్యుడు | 28 |
| 4. | వ్యూహాలు – ప్రతివ్యూహాలు | 40 |
| 5. | మాటే మంత్రం | 49 |
| 6. | ప్రకృతి అంతా పాఠాలమయమే | 55 |
| 7. | ధర్మో రక్షతి రక్షితః | 64 |
| 8. | ఏ రాజ్యానికయినా అర్థమే పరమార్థం: అర్థశాస్త్రం | 73 |
| 9. | కిం కర్తవ్యం? | 93 |
| 10. | ఉద్యోగుల ప్రవర్తన | 101 |
| 11. | స్నేహమేరా జీవితం | 111 |
| 12. | విజయం మీదే | 118 |
| 13. | తక్షణ కర్తవ్యం | 128 |
| 14. | చాణక్యుడి తత్త్వం అహంకారమా? అభిమానమా? | 138 |

# కథానాయకుడు కౌటిల్యుడి కథ
## (HIS – STORY)

నాకు మొదటి నుండి హిస్టరీ అంటే ఇష్టం. భారతదేశాన్ని పాలించిన రాజులెవరు? ఎంత కాలం పాలించారు? చివరకు ఎందుకు అంతమయ్యారు వంటి విషయాల నుండి, కులాలు మతాల మూలాలేమిటి? అవి బోధించే విషయాలు ఏమిటి? మొట్టమొదటి పాఠశాల ఎక్కడుంది? సున్నా ఎవరు కనిపెట్టారు? చదరంగం ఎవరు కనిపెట్టారు? మొదటి డాక్టరు ఎవరు? మొదటి ఇంజనీరు ఎవరు వంటి విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తి చాలా ఎక్కువగా ఉండేది. చాలామటుకు సమస్యలకు టీచర్లు సమాధానం చెప్పేవారు. కొన్ని అలాగే ప్రశ్నలుగానే మిగిలిపోయాయి. డిగ్రీలో బి.ఏ లో హిస్టరీ తీసుకున్నాను. ఒకరకంగా ఆనందంగా ఉండేది. ప్రాచీన, మధ్య యుగ ఆధునిక భారతదేశ చరిత్ర పుస్తకాలు నవలల్లాగ చదివేశాను.

**శత్రువు బలాబలాలు తెలుసుకొనే యుద్ధానికి సిద్ధపడాలి.**

**శత్రువు తనకన్నా బలహీనుడైతేనే యుద్ధానికి దిగాలి. అంటే మట్టికుండని బండతో బద్దలు కొట్టినట్లు.**

**సమానుల మధ్య యుద్ధం, కుండనికుండతో ఢీకొన్నట్లు. అప్పుడు రెండుకుండలూ బద్దలవుతాయి.**

చదువుకునే రోజుల్లో నామదినిండా ఆ హీరోలే ఉండేవారు. ఎవరిని ఆదర్శంగా తీసుకోవాలో నిశ్చయించుకోలేకపోయాను.కానీ,సింధునాగరికత, మగధ సామ్రాజ్యం, మౌర్యుల పాలన, చోళ పాలన, బుద్ధుడు, వర్ధమాన వీరుడు, గురునానక్, ఝాన్సీలక్ష్మీబాయి, ఢిల్లీ సుల్తానులు విజయనగర సామ్రాజ్యం, శ్రీకృష్ణదేవరాయలు, సిపాయిల

# కార్పొరేట్ కౌటిల్యుడు

భూమి గుండ్రంగా ఉంటుంది. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు అనే స్టేట్‌మెంట్లు ఎంత సత్యమో, ఏనాడో క్రీస్తు పూర్వం చాణక్యుడు అనబడే కౌటిల్యుడు లిఖించిన అర్థశాస్త్రం ఈనాటికీ అంతే సత్యం, ఆచరణీయం, అనుసరణీయం, అద్భుతం. సంస్కృతంలో రచించబడిన ఆయన రచనలు అర్థశాస్త్రం, శ్రీ చాణక్యనీతి. ఈనాడు ప్రపంచంలోని అన్ని ముఖ్యభాషల్లోకి అనువదించబడినవి. చాలా దేశాల్లో ఆయన రచనల్లోని సారాంశాన్ని తమ తమ రాజ్యంగాల పాఠాల్లో కలుపుతున్నారు.

ఈనాడు మన విద్యాలయాల్లో బోధిస్తున్న మేనేజిమెంటు, సైకాలజీ శాస్త్రాల గురించి ఆనాడే చాణక్యుడు తన రచనల్లో చక్కటి ఉదాహరణలతో వివరించారు. ఆయన రచనలు ఈనాటికీ నిస్సందేహంగా ప్రామాణికమే అని విషయాలు చదివితే తెలుస్తుంది.

**మంచి నీళ్లు**
**అజీర్ణానికి మందులాగ**
**పనిచేస్తాయి.**
**భోజనం మధ్యలో తాగితే**
**అవి అమృతతుల్యం.**

**ఆహారం జీర్ణమైన**
**తరువాత తాగితే**
**శక్తి చేకూరుతుంది.**
**భోజనమైన**
**వెంటనే తాగితే అది**
**విషంతో సమానం.**

Attitude అనే మాటను దృక్పథం అని సైకాలజిస్టులు, మేనేజర్లు అంటున్నారు. వారు ఈ దృక్పథం గురించి చెప్తూ 'It is your attitude, not aptitude, that decides your altitude in the organisations' అంటున్నారు. అరగ్లాసు పాలు తీసుకున్నా, వ్యక్తి సానుకూల దృక్పథం కలిగి ఉంటే, సగం నిండిన గ్లాసు అంటాడు. ప్రతికూల దృక్పథం ఉన్నవాడు సగం ఖాళీగా ఉన్న గ్లాసు అనవచ్చు. ఇది దృష్టిలోపం కాదు. చూసే వైఖరి, విధానం, ఆలోచనను బట్టి ఉంటుంది.

ఇదే విషయాన్ని చాణక్యుడు ఇలా చెప్పాడు.

**ఏక ఏవ పదార్థ స్తు త్రిధా భవతి వీక్షితః**
**కుణపః కామినీ మాంసం యోగిభిః కామిభిః శ్వభిః ॥**

## దృష్టిలోపమే కానీ సృష్టిలోపం కాదు

వస్తువు ఒక్కటే, చూసేవాడిని బట్టి వేరు వేరుగా అనిపిస్తుంది. అదే నిజమని భ్రమిస్తాడు. ఒక అందమైన అమ్మాయిని చూసిన అబ్బాయికి, తన కోరికను తీర్చటానికి వచ్చిన అప్సరస అనుకుంటాడు. అదే అమ్మాయిని చూసిన ఒక యోగికి ఆమె శరీరం ఒక తోలు తిత్తిలాగ కనబడుతుంది. ఆకలితో ఉన్న ఒక క్రూరజంతువుకి మాంసం ముద్దలాగ కనిపిస్తుంది. ఒకటే పదార్థం ఒక్కొక్కరికి ఒక్కో విధంగా కనపడింది. వారు ఆ కోణంలో నుండి మాత్రమే చూడటం జరుగుతుంది.

ఈ మధ్య ఈరా సింఘాల్ అనే యువతి ఐ.ఎ.ఎస్. పరీక్షలో మొట్టమొదటి శ్రేణిలో పాసయింది. ఆలిండియా స్థాయిలో మొదటి స్థానం. ఆమె వికలాంగురాలు. ఆమెను కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు ఎంతో సానుభూతితో పలకరించేవారు, భగవంతుడు ఎంతో అన్యాయం చేసాడని జాలిపడేవారు. కొంతకాలం ఆమె కూడా బాధపడింది. కానీ వ్యక్తిత్వ వికాసం పుస్తకాలు చదివిన తరువాత, ఆమె దృక్పథం మారింది. నాలోని అంగవైకల్యాన్ని చూసి నేను నిరంతరం బాధపడటం కన్నా, దీనిని ఒక వరంగా మార్చుకుంటాను అనుకుని ఇష్టపడి పరీక్షలు వ్రాసింది. మొదట్లో కొన్ని అపజయాలు ఎదుర్కొన్నా చివరకు అనుకున్నది సాధించింది. అందరికీ ఆదర్శప్రాయురాలైంది. సానుకూల దృక్పథం కలవారికి ఎటువంటి దురదృష్టాన్నైనా అదృష్టంగా మార్చుకోగలిగే సత్తా దమ్ము ఉంటాయి.

> **ఇప్పుడు ప్రభుత్వం పాటిస్తున్న నియమాలు చాణక్యుడు ఏనాడో ప్రవేశపెట్టాడు. ముఖ్యంగా బాలుడు బండి నడిపే వాడైతే ఆ తప్పుకు తండ్రిని దండించాలి. బాలుడు ఎవరి సహాయం లేకుండా బండి నడిపితే బండిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.**

## ప్రజల విధులు

కౌటిల్యుడి అర్థశాస్త్రం లోతుగా అర్థం చేసుకోగలిగితే, దేశ పరిస్థితులు, ప్రజల విధులు,

> **ప్రభుత్వం పదికాలాల పాటు పదవిలో ఉండాలనుకుంటే రాజు తన రాజ్యంలోని కవులను, పండితులను, కళాకారులను, జ్ఞానులను క్రమంతప్పక సత్కరించాలి. వారు తాము తిరిగే దేశాలలో ఈ రాజు గురించి మంచి ప్రచారం చేస్తారు.**

కర్తవ్యాలు బోధపడతాయి, నీతి శాస్త్రంలో ఎలా జీవించాలో, ఎలా జీవించకూడదో వంటి విషయాలను చక్కని ఉదాహరణలతో వివరించటం జరిగింది. ఆ గ్రంథాలు చదువుతున్నప్పుడు మధ్యలో ఆపి ఒక్కసారి ఆ కాలం ఊహించుకుంటే ఇది నిజమా? అభూత కల్పనా? లేదా ఈ మధ్యకాలంలో మరెవరైనా రచించారా అని అనిపించక మానదు. ఉదాహరణకు ఆరోజుల్లో హత్యలు, ఆత్మహత్యలు, మానభంగాలు, దేవదాయ శాఖలో పనిచేసేవారు లంచాలు తినటం, కన్నతల్లిని హింసించటం, ప్రియుడితో కలిసి భర్తను చంపటం, రౌడీలు, గ్యాంగ్‌లు, మైనర్లు తాగటం, బండి నడపటం వంటి అకృత్యాలు, అవినీతి పనులు ఉండవనే అభిప్రాయం ఉంటుంది.

ఎందుకంటే ఆ కాలం స్వర్ణయుగం అనీ, వజ్రాలు, వైడూర్యాలు, మార్కెట్లలో కూరగాయల్లా అమ్మేవారని చదువుకున్నాం. కానీ ఆ రోజుల్లో కూడా తప్పుడు పనులు చేసేవారు ఉన్నారంటే నమ్మబుద్ధికాదు. కానీ ఉన్నారు. అయితే వారిని పట్టుకుని తక్షణం శిక్షలు అమలు చేసేవారు. కొరడా దెబ్బలు, నుదుటి మీద ''దొంగ'' అనే అర్థం వచ్చేలా పచ్చబొట్లు, నేరతీవ్రతను బట్టి, వేళ్ళు, చేతులు, కాళ్లు తీసివేయటం లేదా ఉరివేయడం వంటివి అమలు పరిచేవారు. వీళ్లందరినీ కారాగారాల్లో పెట్టి మేపటం కన్న తక్షణ శిక్ష అమలు పరచాలనే సంస్కరణని కౌటిల్యుడు ప్రవేశపెట్టాడు. సూక్ష్మబుద్ధితో రాజనీతిని అమలుపరచి దేశ ఆర్థిక ఉన్నతిని పెంచి, నేరస్థులను అరికట్టవచ్చని అతని అభిప్రాయం.

### పరిపాలనా దక్షత

కౌటిల్యుడి కన్నా ముందు ఏ రాజాస్థానంలోనూ ఎటువంటి రాజ్యాంగాలు వ్రాసుకోలేదు. చక్రవర్తి మాటే శాసనం. దానికి తిరుగులేదు. ఉదాహరణకు రాజుగారు గ్రామాల్లో రహస్య పర్యటన చేసినప్పుడు ఎక్కడైనా ఒకమ్మాయి కనబడితే వెంటనే మంత్రికి చెప్పేవాడు తాను ఆ అమ్మాయిని ఇష్టపడుతున్నానని. ఆ మర్నాడే